తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com
for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 222 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 20 నవంబర్ 2023 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.




# ఓటరు దారెటు...!?

## ఓటరు నాడీపై పట్టుకోసం పార్టీల ప్రయత్నాలు

ప్రచారాలకు మిగిలింది ఇక ఎనిమిది రోజులే

హడావిడిగా కొనసాగుతున్న ప్రచార రథాలు, అభ్యర్థుల పర్యటనలు

ఓటరు నిర్ణయం తెలియక అంతర్మదనంలో అభ్యర్థులు

2 లో..

## కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



2

## గంగుల కమలాకర్‌కు బండి సంజయ్ సవాల్

ఆధారాలు చూపిస్తే ప్రజలకు ఆస్తులు పంచుతా..



2

## ప్రజలారా మళ్లీ మోసపోవద్దు


ఈటెల రాజేందర్



2

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్..

ప్రియాంక గాంధీ



2



## కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలను సంధించిన కేసీఆర్

50 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది

ఇందిరమ్మ రాజ్యంలో ఎక్కడ చూసిన ఆకలి చావులే

గద్వాల్, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ రాజ్యంలో అన్నీ ఆకలి చావులేనని సీఎం కేసీఆర్ విమర్శించారు. ఇవాళ జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ లో బీఆర్ఎస్ ప్రజాశీర్వాద సభ జరిగింది. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా విమర్శలు

మిగతా 2 లో

## రైతంగానికి సాగునీరు అందించే బాధ్యత నాదే.!

25 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తం.

కాలువల పూర్తిలో ఎమ్మెల్యే చిరుమర్తి నిర్లక్ష్యం

స్వప్రయోజనాల కోసమే పార్టీ మారిన చిరుమర్తి

నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదు

ఎన్నికల్లో బిఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెప్పాలి

నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం



2 లో..



## బిజెపి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారి వలసలు

## నాయినికి మద్దతు పలికిన వరంగల్ డిస్ట్రిక్ట్ రెడియోగ్రఫర్స్ ఎంప్లాయిస్ యూనియన్

2 లో..

## మరోసారి తెలంగాణలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పర్యటన



ఖతెలంగాణ బ్యూరో, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు మరికొన్ని రోజుల మాత్రమే మిగిలి ఉన్నాయి. నవంబర్ 30న పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు కూడా ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అధికార బీఆర్ఎస్

మిగతా 2 లో

## ఇంఛన్ చెర్వుపల్లి గ్రామంలో సీతక్క పర్యటన



.. వివరాలు 2లో

## కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

తెలంగాణ బ్యూరో, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సీఎం కేసీఆర్ పై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ పై కుట్ర పూరితంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్ ఉండదని తమపై వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంతంగా విద్యుత్ ఉత్పత్తి చేయడం చేతికాకపోయినా తమపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి చేతకాక కేసీఆర్ ఛత్తీస్ గఢ్ నుంచి కరెంట్ కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే ఏ సబ్ స్టేషన్ కు అయినా వెళ్దామన్న రేవంత్ రెడ్డి ఎక్కడ 24 గంటల కరెంట్ ఇస్తున్నారో చూపించాలని సవాల్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పై అసత్యాలు చెప్పడం మానేయాలని హితవు పలికారు.

## గంగుల కమలాకర్‌కు బండి సంజయ్ సవాల్

కరీంనగర్, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): మంత్రి గంగుల కమలాకర్ కి బీజేపీ ఎంపీ బండి సంజయ్ ఛాలెంజ్ విసిరారు. ఇవాళ కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ తన ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లతో గంగుల రావాలని అలా చేస్తే తనకున్న ఆస్తులన్నీ ప్రజలకు పంచుతానని తెలిపారు. తనలాగే గంగుల ఆస్తుల్ని పంచే ధైర్యం గంగులకు ఉందా అని సవాల్ విసిరారు. పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉండి ఇప్పటివరకు నియోజకవర్గంలో రేషన్ కార్డులు ఇవ్వని వ్యక్తి మళ్లీ గెలిపిస్తే రేషన్ కార్డులు ఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తాను ప్రజల కోసం కొట్లాడానని, తనపై 74 కేసులు ఉన్నట్లు తెలిపారు. కుటుంబానికి దూరమై ప్రజల కోసం కొట్లాడుతున్నట్లు చెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గంగులను చిత్తుగా ఓడిస్తానని స్పష్టం చేశారు. గ్రానైట్ యూనియన్ ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## ప్రజలారా మళ్లీ మోసపోవద్దు

కుకునూరుపల్లి, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): గజ్వేల్ ఎమ్మెల్యేగా రెండు సార్లు సీఎం కేసీఆర్‌ను గెలిపిస్తే ఆయన ప్రజలకు చేసేందేమీ లేదని భాజపా గజ్వేల్ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. కుకునూరుపల్లి మండలం లకుడారం, బొబ్బాయిపల్లి, చిన్నకిష్టాపూర్, ఎల్లాయగూడ, పీటీ వెంకటాపూర్, కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఆయన భాజపా నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మళ్లీ సీఎం కేసీఆర్‌కు ఓట్లు వేసి గెలిపిస్తే మీ గ్రామాల్లో అభివృద్ధి పేరిట భూములు లాక్కుంటారని అన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా ఉన్న సీఎం కేసీఆర్ ఆయన సొంత నియోజకవర్గంలోని ప్రజలకు పదేళ్లుగా రెండుపడుక గదుల ఇళ్లు ఎందుకు కట్టివ్వలేదని, దళితబంధు, బీసీబంధును ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. కనీసం రేషన్‌కార్డులను పదేళ్లుగా ఎందుకు ఇవ్వలేదన్నారు. ఎన్నికల ముందర మళ్లీ గృహలక్ష్మి పథకంతో రూ.3 లక్షలు ఇస్తానంటూ ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారని ప్రజలు మళ్లీ మోసపోవద్దని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రాలేదని అన్నారు. ఉద్యోగాల కోసం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రశ్న పత్రాలు 17 సార్లు లీకయ్యాయని విమర్శించారు. డబ్బులు, మద్యం ప్రజలకు పంచి ఓట్లు వేయించుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు నిండు మనుస్సుతో తనను ఆశీర్వదించి భాజపా పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తానన్నారు. భాజపా అధికారంలోకి రాగానే ప్రజలకు ఉచితంగా నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తామన్నారు. బీసీ బిడ్డను సీఎం చేస్తానని ప్రధాని మోదీ చెప్పారని గుర్తు చేశారు. భారాసలో మాత్రం కల్వకుంట్ల కుటుంబం వారే సీఎం అవుతారని మరొకరికి అవకాశం ఇవ్వరని విమర్శించారు. ఈటల సమక్షంలో పలువురు భారాస, కాంగ్రెస్ నాయకులు భాజపాలో చేరారు. ఆయనకు మంగళహారతులు, బతుకమ్మలు, బోనాలతో స్వాగతం పలికారు. లకుడారంలోని పెద్దమ్మ దేవాలయం, దండు మైసమ్మ దేవాలయంలో అమ్మవార్లను దర్శించుకున్నారు. సిద్దిపేట జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బైరి శంకర్, గజ్వేల్ ముదిరాజ్ ఐకాస ఛైర్మన్ రొట్టల శ్రీనివాస్ ముదిరాజ్, భాజపా మండలాధ్యక్షుడు మన్నెం శశిధర్‌రెడ్డి, గురువారెడ్డి, అశోక్ తదితరులు ఉన్నారు. భాజపా నేత రాంరెడ్డి ఆధ్వర్యంలో శామీర్‌పేట సమీపంలోని ఈటల నివాసంలో మర్కూక్ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచి నర్సింహులు, పలువురు యువకులు భాజపాలో చేరారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం

హైదరాబాద్, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణను ఎలా ముందుకు నడిపించాలో కాంగ్రెస్ పార్టీకి తెలుసునని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. ఆదివారం ఖానాపూర్ కాంగ్రెస్ విజయభేరి సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు అని, అందుకే తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారన్నారు. ఇందిరాగాంధీ మరణించి నలభై ఏళ్లైనా ఇంకా ప్రజల గుండెల్లో ఉన్నారన్నారు. ఆమె చేసిన పనుల వల్ల ప్రజలు ఆరాధిస్తున్నట్లు చెప్పారు. ఆదివాసీ సంస్కృతి ప్రపంచంలోనే అత్యున్నతమైనది అన్నారు. గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధికి ఇందిరాగాంధీ కృషి చేశారన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుత విజయం సాధిస్తుందన్నారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చినా కేసీఆర్ అధికారంలోకి వచ్చి పదేళ్లయినా ప్రజల కలలు సాకారం కాలేదన్నారు. యువతకు కేసీఆర్ ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ను విడుదల చేస్తామన్నారు. రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. ఉద్యమకారుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామన్నారు. ఇదిలా ఉండగా, ఈ రోజు క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ ఉండటంతో భారత జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. టీమిండియా బ్యాటింగ్, బౌలింగ్లో రికార్డులు సృష్టిస్తోందన్నారు. జీతేగా జీతేగా ఇండియా జీతేగా అంటూ నినాదాలు చేశారు.

## కేసీఆర్, కవితల అవినీతిపై చర్యలెందుకు తీసుకోవడంలేదు

### కేంద్రాన్ని ప్రశ్నించిన అంబర్‌పేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ విషయంలో లక్షల కోట్ల అవినీతి, మద్యం స్కాంలో ఎమ్మెల్సీ కవిత కుంభకోణం చేశారని ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పేర్కొంటున్నారు కానీ, వారిపై తగిన రీతిలో చర్యలు ఎందుకు తీసుకోవడంలేదని అంబర్‌పేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి ఎన్నికల వేళ కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించారు.

## మరోసారి తెలంగాణలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన

మొదటి పేజీ తరువాయి

పార్టీతో సహా కాంగ్రెస్, బీజేపీలు నియోజకవర్గాల వారీగా పర్యటనలు జరుపుతున్నారు. తమ స్టార్ క్యాంపెనర్లను రంగంలోకి దించుతున్నారు. హామీలతో ప్రజల్ని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఈ సారి బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ముక్కోణపు వార్ నెలకొంది. ఇదిలా ఉంటే బీజేపీ తరుపున కేంద్ర నాయకత్వం తెలంగాణలో పర్యటిస్తోంది. ఇప్పటికే ప్రధాని మోడీ ఇటీవల మందకృష్ణ మాదిగ నిర్వహించిన బహిరంగ సభకు హాజరయ్యారు. తన మద్దతు ప్రకటించారు. ఇదిలా ఉంటే కేంద్ర హోంమంత్రి అమిత్ షా వరసగా తెలంగాణలో పర్యటిస్తున్నారు. నేడు మరోసారి తెలంగాణ పర్యటనకు రాబోతున్నారు. నేడు సాయంత్రం ఉప్పల్ లో జరిగే రోడ్ షోలో అమిత్ షా పాల్గొంటారు. నేడు మధ్యాహ్నం 12.35 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని, అక్కడ నుంచి 1 గంటకు జనగామలో జరిగే పబ్లిక్ మీటింగ్‌కి హాజరవుతారు. అక్కడి నుంచి 2.45 గంటలకు కోరుట్ల చేరుకుంటారు. మధ్యాహ్నం 3 గంటలకు నుంచి 3.40 వరకు సభలోనే ఉంటారు. కోరుట్ల నుంచి 4.45 గంటలకు తిరిగి బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని, సాయంత్రం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు రోడ్ షోలో పాల్గొంటారు. రోడ్ షో ముగిశాక రాత్రి 8.10 గంటలకు ఢిల్లీకి పయనం అవుతారు.

## కాంగ్రెస్ పై విమర్శనాస్త్రాలను సంధించిన కేసీఆర్

మొదటి పేజీ తరువాయి

ఎక్కుపెట్టారు. బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ 50 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో చూశాం. ఇందిరమ్మ రాజ్యంలో ఎక్కడ చూసిన ఆకలి చావులు ఉండేవి. అలాంటి రాజ్యం తెస్తామని కాంగ్రెస్ చెబుతోంది. ప్రజల జీవితాల్ని అల్లకల్లోలం చేసిన కాంగ్రెస్ పాలన మళ్లీ అవసరమా? మాజీ సీఎం, స్వర్గీయ ఎన్టీ రామారావు హయాంలో రూ.1 కే కిలో బియ్యం ఇచ్చేవరకు ఆ తిప్పలు తప్పలేదు. కాంగ్రెస్ హయాంలో పేదల కడుపు నింపాలని ఎవరూ ఆలోచించలేదు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంది. పొలాలకు 24 గంటల కరెంట్ ఇచ్చి వారిని వెన్నుదన్నుగా నిలిచాం. ఆర్డీఎస్‌పై తుమ్మిళ్ల ఎత్తిపోతల కట్టాం. దాని ద్వారా 35వేల ఎకరాలకు నీరు వస్తుంది. మల్లమ్మకుంట రిజర్వాయర్ పూర్తి చేస్తాం. నెట్టెంపాడు 99-100 ప్యాకేజీ పెండింగ్ పనులన్నీ పూర్తి కావాలని అధికారులను ఆదేశిస్తున్నాను. కాంగ్రెస్ హయాంలో రూ.200 పింఛన్ ని రూ.2000లకు పెంచాం. ఈ ఎన్నికల్లో గెలిపిస్తే రానున్న 5 ఏళ్లలో పింఛన్ ని రూ.5 వేల వరకు పెంచుతాం. కాంగ్రెస్ కు ఓటు వేస్తే ధరణి బంగాళాఖాతంలో వేస్తామని అంటున్నారు. ధరణి పోతే పట్వారీ, లంచాల వ్యవస్థలు మళ్లీ వస్తాయి. 10 ఏళ్లుగా శాంతిభద్రతల పర్యవేక్షణలో దేశంలోనే నంబర్ 1 గా నిలిచాం. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థి విజేయుడిని ఆశీర్వదించండి అని కోరారు.

# ఓటరు దారెటు..?!

తెలంగాణ బ్యూరో, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఇక ఎన్నికల ప్రచారానికి ఇక మిగిలింది ఎనిమిది రోజులే. ఇంచుమించు ఈ వారంలోనే ఓటర్లకు మరింత చేరువ కావాలి. ఇప్పటి వరకు ఏ ఓటరు ఏ పార్టీకి జై కొడతాడో తెలియని పరిస్థితి. డబ్బులు, మద్యం, కానుకలు పంపిణీ చేసినా చివరి నిమిషంలో ఓటరు మహాశయుడు ఏ గుర్తుపై మీట నొక్కుతాడో తెలియదు. బరిలో నిలిచిన నేతలు రూ.కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇరవై నాలుగు గంటల పాటు వెంట నడిచే అనుచరులు, కార్యకర్తలు, నాయకుల బలాన్ని చూస్తే గెలిచి తీరుతామనే భరోసా కలుగుతోంది. కానీ అంతిమంగా తీర్పు చెప్పాల్సిన ఓటరు మదిలో ఏముందో తెలియదు. ఇదీ కొద్ది రోజులుగా అభ్యర్థులు పడుతున్న అంతర్మథనం. గెలుపోటములపై అన్ని పార్టీల్లో సమీక్షలు మొదలయ్యాయి. ఇప్పటి వరకు ప్రచారం నిర్వహించిన తీరు, రానున్న వారం రోజుల పాటు చేపట్టాల్సిన ప్రచారం వంటి అంశాలపై నాయకులు దృష్టి సారించారు. నవంబర్ 30న జరగనున్న ఎన్నికలకు గడువు సమీపిస్తున్న దృష్ట్యా అన్ని పార్టీల అభ్యర్థుల పోల్ మేనేజ్‌మెంట్‌పై ఆశలు పెట్టుకున్నాయి. 'సాధారణంగా ఎన్నికల ప్రకటన విడుదలైనప్పటి నుంచి అన్ని పార్టీలు ప్రచారంతో హోరెత్తిస్తాయి. విస్తృతంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తాయి. ఈసారి ప్రచార కార్యక్రమాలకు తోడు సోషల్ మీడియాపై ప్రధానంగా దృష్టి సారించారు. ముఖ్యంగా ఎక్కడికక్కడ వాట్సప్ గ్రూపులను ఏర్పాటు చేసి ఓటు బ్యాంకులను సుస్థిరం చేసుకొనేందుకు చర్యలు చేపట్టారు. ఈ వాట్సప్ గ్రూపులు ఈసారి ఎలాంటి ఫలితాన్ని ఇవ్వనున్నాయనేది డిసెంబర్ 3న తేలనుంది.ప్రచార రథాలు ఏర్పాటు చేసుకొని, కండువాలు కప్పుకొని, జెండాలు ఎగరరేసి ఎంత ఉద్ధృతంగా ప్రచారం చేసినా అంతిమంగా తేలాల్సింది ఓటరు దగ్గరే. ఏ ఓటరు ఎటు వైపు ఆలోచిస్తున్నాడనే అంశం ఆధారంగానే పోల్ మేనేజ్‌మెంట్ ఉంటుంది' అని ప్రధాన రాజకీయ పార్టీకి చెందిన నాయకుడు ఒకరు అభిప్రాయపడ్డారు. తటస్థులను, విపక్షాలకు దగ్గరయ్యే వారిని తమవైపు తిప్పుకొనేందుకు ఇది ఎంతో కీలకమని చెప్పారు. ప్రతి అభ్యర్థీ తన నియోజకవర్గంలో ఉన్న మొత్తం ఓట్లలో కాలనీలు, బస్తీలవారీగా తమకు పట్టున్న ప్రాంతాలను, ఎక్కువ ఓట్లు పడేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను అంచనా వేస్తున్నారు.బాగా ఆదరణ, పట్టున్న ప్రాంతాలపైనే ఎక్కువ దృష్టి సారించి ప్రచారం కొనసాగిస్తున్నారు. అంతేకాక నియోజకవర్గాలు, డివిజన్‌ల స్థాయిలో ఎన్నికల ప్రచారం ఒక స్థాయికి చేరడంతో ప్రస్తుతం పోల్ 'మేనేజ్‌మెంట్' కోసం అభ్యర్థులు కసరత్తు చేపట్టారు. ఇప్పటికే అన్ని చోట్ల తాయిలాల పంపిణీ మొదలుపెట్టారు. ప్రలోభాలను మరింత ఉద్ధృతం చేసి ఓటర్ల నుంచి గట్టి హామీ పొందేందుకు పోల్ మేనేజ్‌మెంట్ చేపట్టారు. కాలనీలు, బస్తీలు, అపార్ట్‌మెంట్‌ల వారీగా ఓటర్ల సంఖ్యను లెక్కలు వేసి ఏ ఓటరును ఎలా తమ వైపు తిప్పుకోవాలనే దిశగా పోల్ మేనేజ్‌మెంట్ సాగుతోంది. కొన్ని చోట్ల మహిళలను ఆకట్టుకొనేందుకు కానుకలను సమర్పిస్తుండగా.. మరికొన్ని కొన్ని చోట్ల మద్యం, డబ్బుల పంపిణీ జోరుగా సాగుతోంది.అయితే ఇది ఇలా ఉంటే ఓటర్లు మాత్రం గుంభనంగా ఉన్నారు. అన్నిచోట్ల ఎన్నికలే ప్రధానంగా చర్చలు జరుగుతున్నాయి. ఏ నలుగురు కలిసినా పార్టీల ప్రచారం పై, అభ్యర్థుల వ్యక్తిత్వాలపై మాట్లాడుకుంటున్నారు. కానీ ఏ పార్టీ వైపు మొగ్గుచూపుతున్నారనే అంశం మాత్రం ఇంకా అస్పష్టంగానే ఉంది. ఎన్నికలకు ఇంకా కొన్ని రోజులు మిగిలి ఉండడంతో ఓటర్లు పార్టీల ప్రచారం పైన తామరాకుమీద నీటి బొట్టులా పారదర్శకంగానే స్పందిస్తున్నారు. బాహాటంగా అభిప్రాయాలను వెల్లడించేందుకు వెనకడుగు వేస్తున్నారు. మరోవైపు మరో నాలుగు రోజులు గడిస్తే తప్ప ఓటర్ల నాడి పట్టుకోవడం సాధ్యం కాదని విశ్లేషకులు భావిస్తున్నారు.



## ఇంఛన్ చెర్వుపల్లి గ్రామంలో సీతక్క పర్యటన

### ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు, కాంగ్రేస్ పార్టీ సభ్యులు

### పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు

### ఎన్నికల సమశంకం ఇక్కడినుంచే మొదలుపెడతాం : సీతక్క



ములుగు, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): ఆదివారం ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకురాలు ఏఐసీసీ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు కాంగ్రేస్ పార్టీ ఎంమ్మెల్యే అభ్యర్థి దనసరి అనసూయ (సీతక్క) ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని ఇంఛన్ చెర్వుపల్లి గ్రామంలో పర్యటించారు. వారికి గ్రామంలోని మహిళా సోదరీమణులు మంగళహారతులు, పూలమాలలు, శాలువాలతో ఘనంగా స్వాగతం చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మన బ్రతుకులు అంధకారంలో కూడుకున్న విధంగా ఉన్నాయి, ఈ చీకటిని తరమికొట్టి మన వెలుగులోకి రావాలంటే, కాంగ్రేస్ పార్టీని గెలిపించి, అధికారంలోకి పంపడమే అని వివరించారు. మరియు గడప, గడపకు వెళ్తూ, ప్రతి ఒక్కరికి మన కాంగ్రెస్ పార్టీ హామీలైన 6 గ్యారంటీలను వివరిస్తూ, గ్రామంలోని ప్రతి ఒక్కరి ఆదరాభిమానాలు చోరగొన్నారు. అందరూ సీతక్కని నినాదాలతో గ్రామం మొత్తం కాంగ్రేస్ హోరును, జోరుగా సాగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా, వెంకటాపూర్ మండలంలోని, రాష్ట్ర, జిల్లా నాయకులు,మండల నాయకులు, గ్రామ నాయకులు, మహిళా సోదరీమణులు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొని ఈ ప్రచారణను విజయవంతం చేయడం జరిగింది.

## బిజేపి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారి వలసలు



కాజిపేట, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): కాజిపేట 63వ డివిజన్ నుండి వివిధ పార్టీల నుండి పలువురు నాయకులు నాయిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరికలు జరిగాయి. హనుమకొండలోని విశాల్ భవన్ లో మాజీ కార్పొరేటర్ గుంటి కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన రవి తేజ మరియు ఇతర పార్టీ లకు చెందిన పల్లపు నవీన్, గుంజ రాకేశ్, గుంజ కిట్టు, పల్లపు వెంకన్న, పల్లపు వెంకటయ్య దాదాపు 100 మంది వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

### నాయినికి మద్దతు పలికిన వరంగల్ డిస్ట్రిక్ట్ రెడియోగ్రఫర్స్ ఎంప్లాయిస్ యూనియన్

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఈ రోజు వరంగల్ డిస్ట్రిక్ట్ రెడియోగ్రఫర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు అరికెల సుమన్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి ని కలిసి తమ మద్దతును ప్రకటించారు. ప్రైవేటే హాస్పిటల్స్, క్లీనిక్స్ లో పనిచేస్తున్న అన్ని డిపార్ట్మెంట్ కు సంభందించిన అందరు ఉద్యోగులు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. బిజేపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు రెండు పర్యాయాలు అధికారంలో ఉండి కూడా ఎలాంటి జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వలేదని, రెండు ప్రభుత్వాలు కూడా వీరని నిర్లక్ష్యం చేశాయని వీరి సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ డిస్ట్రిక్ట్ రెడియోగ్రఫర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు అరికెల సుమన్, గౌరవ అధ్యక్షుడు జి. రాజు ఉపాధ్యక్షుడు ఎం. శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకట్, సలహాదారు పి. కీర్తి తేజా రెడ్డి, కోశాధికారి జి. శ్రవణ్, జాయింట్ సెక్రటరీ టి జయరాజు, మీడియా ఇంచార్జి ఎస్. శోబన్ బాబు, ప్రోగ్రాం కన్వినర్ పి. శ్రికత్, మరియు సభ్యులు సి.హెచ్, అశోక్, ఇ. రాజు, ఎం.డి.మంజూర్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతంగానికి సాగునీరు అందించే బాధ్యత నాదే.!

రామన్నపేట, నవంబర్ 19(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలంలో ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాల్వల ద్వారా 25 వేల ఎకరాలకు సాగునీరు అందించే బాధ్యత నాదేనని నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సిరిపురం, నీర్నెమల, లక్ష్మాపురం, కొత్తగూడెం, శోభనాద్రిపురం గ్రామాలలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రైతాంగానికి సాగునీరు అందించే ధర్మారెడ్డి కాలువ నిర్లక్ష్యంలో పూర్తి బాధ్యత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యదేనని ఆయన నిర్లక్ష్యం మూలంగానే పనులు పూర్తికాలేదని ఆరోపించారు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసమే పార్టీ మారానని చెబుతున్న బిఆరెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య స్వ ప్రయోజనాల కోసమే పార్టీ మారారే తప్ప చేసిన అభివృద్ధి ఏమి లేదని విమర్శించారు. తాను ఓడిపోతున్నానని భయంతోనే మానసిక స్థితి బాగలేక ఇష్టం ఉన్నట్లు బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. తాను ఐదు సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి వివరించి ఓట్లు అడగాలే తప్ప ఇతరులపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఆయన వ్యాఖ్యలను ప్రజలు గమనిస్తున్నారని ఎన్నికల్లో చిరుమర్తి లింగయ్యకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పేదల సంక్షేమ కోసం నిరంతరం పాటుపడే పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ ఒకటేనని అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలంటే కష్టం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు మహిళలు పూలమాలలు శాలువాలతో మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సిరిగి మల్లారెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు గాదె శోభారాణి, జడ్పిటిసి సభ్యులు పున్న లక్ష్మీ జగన్మోహన్, వివిధ గ్రామాల సర్పంచులు గుత్తా నర్సిరెడ్డి, చిల్లర కైలాసం, ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్రెడ్డి, మాదురి జ్యోతి, ఎండి రెహాన్, టిడిపి రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహ, సిపిఐ జిల్లా నాయకులు లోడంగి శ్రవణ్ కుమార్, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు సిరిగి నర్సిరెడ్డి, బత్తిని వెంకటేశం, కదారి శ్రీను, నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, పూస బాలకిషన్, మందడి రవీందర్ రెడ్డి, జెల్లా వెంకటేశం, బత్తుల కృష్ణ గౌడ్, అప్పం రామేశ్వరం, గంగుల కృష్ణారెడ్డి, నీల యాదయ్య, ఎండి అక్రమ్, శంబాల వెంకటేశం, ఉట్కూరి నరసింహ, మీర్జా ఫజల్ బేగ్, శేఖర్ రెడ్డి, బత్తుల వెంకటేశం, నర్సిరెడ్డి, సత్తిరెడ్డి, బొడిగే శ్రీను, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.